

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 01 డిసెంబర్ 2025






- అధ్వానంగా మారిన శానంబట్ల- అడపా రెడ్డిపల్లి రోడ్డు
- అధిక లోడ్లతో వెలుతున్న టిప్పర్ల కారణంగా రోడ్లు గుంతల మయం..
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

# వర్షానికి గుంతలమయమైన రహదారులు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలతో పాటు టిప్పర్లు అధిక లోడ్ తో రహదారులలో వెలుతున్న కారణంగా రహదారులు గుంతల మయంగా మారాయి వాహనదారులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాలు ఎలా ఉన్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో పలు రహదారుల్లో టిప్పర్లు ద్వారా ఇసుక గుల్ల మట్టి వంటి ఇతర పదార్థాలను అక్రమంగా తరలిస్తున్నారు. టిప్పర్ల ద్వారా వాటి పరిమితికి మించి ఎక్కువ లోడ్లతో తరలిస్తున్నారు. దీంతో రహదారులు గుంతలమయం అవుతున్నాయి. దీనికి తోడు మూలిగే నక్కపై తాటికాయ పట్టింది అను చందంగా గత రెండు నెలలుగా బారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారులు గుంతల మయం కావడంతో ఓవైపు ద్విచక్ర వాహనదారులతోపాటు, చిన్న చిన్న వాహనాల వెళ్లే ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రగిరి మండలంలోని చంద్రగిరి నుంచి మల్లయ్య పల్లి, దోర్నకంబాల రహదారిలో ఇదే పరిస్థితి నెలకొంది అత్యధికంగా టిప్పర్లు ఈ రహదారిలో తిరగడం వల్ల రోడ్లు గుంతల మయం అయ్యాయి.

వివరాలు 2లో

## నేడు విద్యా సంస్థలకు సెలవు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలో దిత్వా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యలో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, మున్సిపల్, ప్రైవేటు పాఠశాలలకు, అంగన్వాడీలకు సెలవు ప్రకటించినట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎంఈఓలు, డీవైఈఓలు, ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులు సమాచారాన్ని తెలియపరచాలని సూచించారు. అలాగే పాఠశాలలతో పాటు, జూనియర్ కళాశాలలకు సైతం కలెక్టర్ సెలవు ప్రకటించారు.

## దిత్వా తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలకు భద్రతా సూచనలు

జిల్లా ఎస్పీ . ఎల్.సుబ్బరాయుడు

4 లో





5 లో

## జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అసోసియేషన్ చైర్మన్‌గా జిఎం.రాజు ఏకగ్రీవం

## జిల్లా వ్యాప్తంగా నేడు పిజిఆర్ఎస్ రద్దు

తిరుపతి జిల్లా కలెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు

వివరాలు 5లో

## దళితులపై పూతలపట్టు ఎమ్మార్వో దౌర్జన్యం..

### ఆత్మహత్యలే శరణ్యం అంటున్న బాధితులు

- మీఇంటి పట్టా రద్దు చేసి బి.భారతికి పట్టా మంజూరు చేస్తా.. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి..
- మీరు నాపైనే పత్రికలో వేస్తారా.. మీరువంద పత్రికల్లో వేసుకోండి నాకు ఎలాంటి భయంలేదు..
- జిల్లా కలెక్టర్ నాకు క్లోజ్ , నన్ను ఎవ్వరూ ఏమి చేయలేరు..
- మీరు ఆత్మహత్య చేసుకున్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు
- ప్రజా సమస్యల పరిష్కారవేదిక ఆన్లైన్ ఫిర్యాదులు మొక్కుబడిగా విచారణ
- పీజీఆర్ఎస్ ఫిర్యాదులను తప్పు దారి పట్టిస్తున్న పూతలపట్టు తహశీల్దార్, సర్వేయర్‌లు
- పిజిఆర్ఎస్ నివేదికలో ఫోర్జరీ సంతకాలతో అధికారులు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు
- పిజిఆర్ఎస్ ఆన్లైన్ ఫిర్యాదులపై నామమాత్రంగా సర్వే
- పూతలపట్టు తహశీల్దార్, సర్వేయర్‌లపై సమగ్రమైన విచారణ జరిపి న్యాయం చేయాలి..
- బాదితులు వినాయక, నిర్మల విజ్ఞప్తి

5లో..

- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వేదిక్ వర్సిటీని భ్రష్టు పట్టిస్తున్న రిజిస్ట్రార్
- టీటీడీ అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ చలామణి అవుతున్న వైనం
- వేదానికి గ్రహణం పట్టిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న వర్సిటీ ఉద్యోగులు
- ఆయనకు వంతపాడుతూ వర్సిటీని నిర్వీర్యం చేస్తున్న టీటీడీ అధిష్టానం
- వీసీ నియామకంపై నోరెత్తని ప్రభుత్వం

వేదిక్ వర్సిటీలో రాజకీయ జోక్యం స్పృతి మించింది. వేదంపై కనీసం అవగాహన లేని వ్యక్తులను రిజిస్ట్రార్ నియమించడంతోనే వర్సిటీ పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా వర్సిటీని నడపాల్సిన టీటీడీ అధికారులు వేద విద్యా సంస్థలను సైతం రాజకీయాలకు స్థావరాలుగా మార్చేశారు. దీంతో గతంలో వీసీగా పనిచేసిన వ్యక్తిని రిజిస్ట్రార్ కుటిల ప్రణాళికతో టీటీడీ అధికారులు తొలగించారని వర్సిటీ పెద్ద ఎత్తున చర్చజరుగుతోంది. వర్సిటీలో పరిపాలనా పూర్తిగా స్తంభించిపోవడంతో అధ్యాపకులు, విద్యార్థులు సైతం వర్సిటీ భవితవ్యం పశ్నార్థకంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ..... తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ .....

5 లో



# అక్కడ ఆయన చెప్పిందే వేదం..!

# వర్షానికి గుంతలమయమైన రహదారులు

మొదటిపేజీ తరువాయి

### అధ్వానంగా మారిన శానంబట్ల -అడపా రెడ్డిపల్లి రోడ్డు

చంద్రగిరి నుంచి తొండవాడ మీదుగా శానంబట్ల, -అడపా రెడ్డిపల్లి , దుర్గ సముద్రం, రామాపురం మీదుగా తిరుపతికి వెళ్లే రహదారి ఉంది. ఈ రహదారి గుండా అనేక ద్విచక్ర వాహనా లతో పాటు చిన్న చిన్న వాహనాల్లో ప్రయాణికులు వెళుతుం టారు. ఈ రహదారిలో ఒక ఆర్టీసీ బస్సు కూడా నడుస్తుంది. ఈ రహదారి గుండా అత్యధికంగా టిప్పర్లు ఇసుక , గుల్ల, ఎర్ర మట్టి ని అక్రమంగా తరలిస్తుంటారు. ప్రతినిత్యం టిప్పర్లు ఈ రహదా రిలో వెళుతుంటాయి. దీంతో రహదారి గుంతల మయం అయిం ది. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు వీలు లేకుండా పో యింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరు నెలకు రిపేరుకు రావాల్సిన వాహనం నెలకే రిపేరుకు వస్తున్నది అంటూ ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గుంతలమయం కావడంతో నిత్యం ప్రమాదాలు

రహదారులు వర్షానికి, టిప్పర్లు అధిక రోడ్లుతో వెళ్లడంతో గుంతల మయం కావడంతో ఈ రహదారిలో వెళ్లే ద్విచక్ర వాహనాలు ఆటోలు నిత్యం ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించలేక గుంతలను తప్పించలేక ప్రమాదాలకు గురి అవుతున్నారు. నిత్యం చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి పలువురు ఆసుపత్రిలో బారిన పడుతున్నారు. రోడ్లు గుంతలమయం కావడంతో వాహనదారుల పరిస్థితి కాకుండా ప్రయాణికుల పరిస్థితి కూడా ఇబ్బందిగా మారింది. అడపా రెడ్డిపల్లి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా చంద్రగిరి శ్రీనివాస మంగాపురం రోడ్డులో మిట్టపాలెం హైవే బుజ్జి వద్ద రోడ్డు గుంతలు అయింది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

వర్షాలతో, టిప్పర్లతో గుంతలమయమైన రహదారుల విషయం ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి పైన ఉన్నతాధికారులు దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకువెళ్తే నిధులు మంజూరు చేసి రోడ్డును బాగు చేసే అవకాశం ఉంటుంది. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయకుండా ఆఫీసులకే పరిమితం అవు తున్న కారణంగా రహదారులు బాగు విషయం పై ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధి కారులు స్పందించి గుంతలమైన రహదారులను బాగు చేయించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాలను కూడా నివారించవచ్చును.

# పురుగుల మందు తాగి వివాహిత అత్మహత్య

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పురుగుల మందు తాగి ఓ వివాహిత అత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దపంజాణి మండలంలోని రాయలపేట పంచాయతీ వడ్డిపల్లెలో జరిగింది. కడుపునొప్పి గా ఉందని అనుపత్రికి తొందరగా తీసుకెళ్లలేదనే కోపంతో మనస్థాపానికి గురై మహిళ ఆత్మహత్య చేసుకుంది.కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్ జీడిమాకులపల్లికి చెందిన నంవంగి గౌడు కృష్ణమ్మ దంపతుల కుమార్తె అరుణ ను 14 ఏళ్ల క్రితం వడ్డీపల్లి గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు సుబ్రమణ్యం తో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. శుక్రవారం మధ్యాహ్నం అరుణకు కడుపునొప్పి రావడంతో భర్తను అనుపత్రికి తీసుకెళ్లమని కోరింది. భోజనం తిని వెళ్లామని భర్త చెప్పగా ప్రాణం కంటే నీకు భోజనం ఎక్కువ అయిందా అని కోపంతో సమీపంలోని పశువుల షెడ్డులోని పురుగుల మందును తాగింది. సమీపంలోని పొలం వద్ద ఉన్న వారి సహకారంతో భర్త ద్విచక్ర వాహనంలో పలమనేరు ప్రభుత్వ అనుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతురాలు తల్లి కృష్ణమ్మ పెద్దపంజాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది అమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్,** శ్రీకాళహస్తి మండలం యార్ల పూడి గ్రామంలో పరమాల నాగరాజుకు సంబంధించిన ఎద్దు ఆదివారం మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉప్పరపల్లి రాఘవరెడ్డి పొలంలో విద్యుత్ వైర్లు సక్రమంగా లేనందువలన పొలం పనులు నిమిత్తం నాగరాజుకు సంబంధించిన ఎద్దు కరెంటు షాక్ తో మృతి చెందడం జరిగిందని తెలిపారు.



# నగదు చోరీ

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలంలోని రాజుపల్లి గ్రామ పంచాయతీ ఎస్టి కాలనీలో నగదు చోరీకి గురైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్టి కాలనీలో కాపురం ఉంటున్న చిన్న పాప డ్వాక్రా సంఘం లోను ద్వారా వచ్చిన 50 వేల రూపాయలను ఇంట్లో గల బీరువాలో దాచి పెట్టింది. చిన్న పాప కూలి పనులకు వెళ్ళగా భర్త శంకర సొంత పనిమీద సమీపంలోని కర్ణాటక సరిహద్దు గ్రామం హెబ్బని వెళ్ళాడు సాయంత్రం ఇంటికి వచ్చి ఇంటి తాళం తెరువగా బీరువా తెరిచి ఉండడం గమనించిన భర్త విషయాన్ని భార్యకు చెప్పాడు. ఇంటి వద్ద దాచిపెట్టిన తాళాలతో ఇంటి తలుపులు తెరిచి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం

**- ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.. సత్యవేడు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూకతోటిరాజేష్**



బివెన్ కండ్రిగ, మేజర్ న్యూస్: శ్రీలంక సమీపంలో ఏర్పడిన అల్ప పీడనం క్రమంగా వాయు గుండంగా మారే అవకాశం ఉందని, ఫలితంగా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికకు జారీ చేసిందని సత్యవేడు నియోజవర్గం వైఎస్ఆర్సిపిపార్టీ సమన్వయకర్త నూకతోటిరాజేష్ మీడియాకి తెలిపారు.తిరుపతి, శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాతోపాటు, రాయలసీమ జిల్లాల్లో సైక్లోన్ ప్రభావం కారణంగా భారీ గాలులు, వర్షాలు కురిసే అవకాశమున్నది. దయచేసి ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలనీ సూచించారు. అలాగే అవసరం లేని పక్షంలో ఇంటి బయటకు వెళ్లకుండా ఉండాలని,నీటితో నిండిన ప్రదేశాలకు దూరంగా ఉండా లని,పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,వ్యవసాయ కూలీలు, పశుగ్రాసం కోసం బయటకు వెళ్లే వారు, వాగులు వంకలు నీటి ప్రవాహం చూసి వెళ్ళాలని ఆయన తెలిపారు.

## దిత్వా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..ఎస్ఐ శ్రీకాంత్



**ఓజిలి, మేజర్‌న్యూస్** దిత్వా తుఫాన్ పట్ల ఓజిలి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అని ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ మండల ప్రజలకు తెలియజేశారు. కేంద్ర వాతావరణ శాఖ ఆదేశాలు మేరకు దిత్వాతుఫాన్ దూసుకువస్తున్న నేపథ్యంలో ఓజిలి మండలంలోని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మండల ఓజిలి ఎస్ఐ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిత్వా తుఫాన్ పట్ల భారీ మండల ప్రజలు వెంటనే అప్రమత్తం అవ్వాలన్నారు. పిడుగులు పడే సమయంలో చెట్లు, సెల్ టవర్లు, శిధిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఉండరాదన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువకులు నీటి కుంటలు, కాలువలు, చెరువులు, నదీ పరివాహక, సముద్ర తీర ప్రాంతాల వద్దకు వెళ్ళకుండా వారి తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. రైతులు పొలాలకు వెళ్ళొద్దని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏమైనా విపత్కరమైన సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఎస్సై కె. శ్రీకాంత్ మండల ప్రజలను కోరారు.

# దిత్వా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## తాహసిల్దార్ మధుసూదన్ రావు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో రామచంద్రాపురం మండలంలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మండలంలో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని మండల తాహసిల్దార్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. తుపాన్ కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు మండల కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలని కోరారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకి 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైనవీదురు గాలులు వీస్తాయని తెలిపారు.

## పరకామని కేసు నిగ్గుతేల్చాల్సిందే..

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ సూచన**

**తిరుపతి,రెవెన్యూ, మేజర్‌న్యూస్** తిరుమల పరకామని అవినీతి వ్యవహారంలో నేరం చేసిన వాళ్లు ఎవ్వరైనా కఠిన శిక్షలకు గురికావాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవిత్ర తీర్థంలో అవినీతి ఆందోళనకరమన్నారు. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి నిలయమైన శ్రీవారికి సమర్పించే పరకామనిలో ఇంత పెద్ద స్థాయిలో అవినీతి జరగడం తీవ్ర విచారకరమని విమర్శించారు. సుమారు 30 సంవత్సరాలు సేవలందించిన ఉద్యోగి రవికుమార్ 14 కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడటం ఆందోళనక రమని పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ సతీష్ హత్య అనుమానాస్పదంగా ఉందన్నారు. ఈ కేసును నమోదు చేసిన ఇన్‌స్పెక్టర్ హత్యకు గురికావడం అనుమానాలు రేకెత్తిస్తోందని, వెనక ఉన్న సూత్రధారుల్ని బయటపెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నదియా, ఉదయ్, నగర కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి పదవి విరమణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (2)-చంద్రశేఖర్**



**ఓజిలి, మేజర్‌న్యూస్** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఓజిలి మండల విద్యాశాఖ అధికారి (2) చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు మందా శ్రీనివాసులు రెడ్డి పదవి విరమణ కార్యక్రమం తోటి ఉద్యోగుల, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాలెం ఎలిమెంటరీ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఆదినారాయణతో కలిసి ఎంఈఓ (2)చంద్రశేఖర్ ప్రధానోపాధ్యాయులు మంద శ్రీనివాసులు రెడ్డి , సతీమణి శ్యామలమ్మ ని పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ (2)చంద్రశేఖర్ ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో మంది విద్యార్థులు విద్యార్థులను విద్యాబుధుల నేర్పి ఉన్నత స్థాయిలో విద్యను అందించి ఎందరో మంది జీవితాలను వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి ప్రధానోపాధ్యాయులు మంద శ్రీనివాసులు రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. పదవి విరమణ పొందిన తర్వాత కాలం కూడా విద్యార్థులకు సేవ చేస్తానని అన్నారు. నా పదవి విరమణకు వచ్చిన అధికారులకు, తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.50 లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** ముంబైకు చెందిన జీన్ బొమ్మాన్జీ దుబాష్ ఛారిటీ ట్రస్టు టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి ఆదివారం రూ.50 లక్షలు విరాళం అందించింది.ఈ మేరకు ఆ ట్రస్టు సీఎఫ్ఓ చంద్రశేఖర్ కృష్ణమూర్తి శ్రీవారి ఆలయంలోని రంగ నాయక మండపంలో ఆలయ అధికారులకు విరాళం డీడీని అందజేశారు.



## బాలు సేవలు ప్రశంసనీయం-ఎపిటిఎఫ్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా నియామకం సందర్భంగా ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యం ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ కృష్ణ మాట్లాడుతూ బాలు చేసిన ఉపాధ్యాయ సంఘం మరియు విద్యా సేవలను కొనియాడుతూ తమ సంఘానికే గర్వకారణమని అన్నారు.అనంతరం శాలువా,జ్ఞాపికతో సత్కరించారు. ఇటీవల పదవీ విరమణ అయిన ఉపాధ్యాయులు ప్రభు ప్రసాద్ ను సంఘం తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రామదాసు, ఉదయ్ కుమార్, ముని రాజా, నాగసత్య, భాస్కర్, వెంకటాద్రి, గోపాల్, సుబ్రమణ్యం రెడ్డి, వెంకటయ్య, చెంచు రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఇరగలమ్మ తల్లి మూడో వార్షికోత్సవ వేడుకలు

**ఎస్‌ఆర్ పురం, మేజర్ న్యూస్:** మండలంలోని పిల్లారి కుప్పం పంచాయతీ మూలూరు గ్రామ తల్లి శ్రీ ఇరగాలమ్మ మూడవ వార్షికోత్సవం ఆలయ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు అలాగే శ్రీ ఇరగాలమ్మ ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో విద్యుత్ కాంతులతో సుందరాంగంగా తీర్చిదిద్దారు.. ఆదివారం మధ్యాహ్నం వరకు హెూమం అభిషేకం కుంభ జలము పోయుట మరియు వివిధ రకాల పూజలు చేశారు అలాగే అన్నదాన కార్యక్రమం రాత్రి గ్రామ పురవీధుల్లో శ్రీ ఎరగాలమ్మ తల్లి ఉత్సవ విగ్రహాలను పుష్పాలంకారంలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో బాణసంచా తో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగించారు ఆలయ చుట్టుపక్కల గ్రామస్తులు అమ్మవారి సేవలో పాల్గొన్నారు.



## నేడు ముందస్తు క్రిస్మస్ సంబరాలు..



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు నేటినుండి ప్రతి జిల్లాలోనూ యునైటెడ్ క్రిస్మస్ (సపోజ్ క్రిస్మస్) కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగనున్నాయని బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి ఎంఏ.అనిల్ పాల్ తెలిపారు. 1వ తేదీ సోమవారం శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం నందు బిషప్ గంజి ఆర్ గంజి యద్రజ ఆధ్వర్యంలో,2వ తేదీ సిటీ చర్చ్ విజయనగరం నందు రెవరెండ్ జాన్ మోజెస్ దుస్సి ఆధ్వర్యంలో 3వ తేదీ విశాఖపట్నంలోని సబ్బవరం కల్వరి అపోస్టికల్ చర్చ నందు బిషప్ ఎంఏ జాన్ పాల్ ఆధ్వర్యంలో జరగనున్నాయన్నారు.అదేవిధంగా 4వ తేదీ రాజమండ్రి బిషప్ పొన్నగంటి బాబ్జి ఆధ్వర్యంలో,5వ తేది బిషప్ జార్జ్ పాపఫ్ పాప ఆధ్వర్యంలో 6వ తేదీ విశాఖపట్నంలోని మురళి నగర్ నందు పాస్టర్ ఐజక్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అన్నిటికీ ముఖ్య అతిథిగా బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారి అమూల్య సందేశాన్ని అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల బిషప్స్ మరియు పాస్టర్లు పాల్గొనున్నారని ఆయన వివరించారు.

## లాడ్జీలో మహిళ అనుమానాస్పద మృతి




**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలో ని రైల్వే గేట్ సమీపంలో ఉన్న కృష్ణా లాడ్జీలో రూమ్ నెంబరు 101లో సుమారు 45 సం "మహిళా అమమాన స్పదగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళికృష్ణా, ఎస్సై బ్రహ్మ నాయుడు సంఘటన స్థలానికి చెరుకుని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## తుఫాన్ హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




తవణంపల్లి నవంబర్ 30 తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రత్వంగా ఉండాలని తెలియజేసిన తవణంపల్లి ఎస్సై చిరంజీవి తుఫాన్ నేపథ్యంలో తవణంపల్లి మండలంలో ప్రజలు పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ముఖ్యమైన విజ్ఞప్తి ఇదివరకే వర్షాల కారణంగా అన్ని చెరువులు కుంటలు వాగులు మరియు వంకలు పొంగిపొర్లుతున్నవి కావున ప్రజలు మండలంలోని అన్ని పంచాయతీలకు వెళ్లి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు రాత్రి రేపటి రోజు జిల్లాలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు భారీ వర్షాలు కురిసేటప్పుడు అత్యవసరమైతేనే ప్రజలు ఇంటి నుండి బయటికి రావాలని నదులు వంకలు పరివాహ ప్రాంతాలు అన్ని లోతట్టు ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చిరంజీవి తెలియజేశారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన



అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థిని పల్లవికి ఎమ్మెల్యే నెలవల అభినందనలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీలో పాల్గొని ప్రతిభ చాటిన నాయుడుపేట జడ్పీ హై స్కూల్ విద్యార్థిని కావలి పల్లవిని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ అభినందించారు.ఆదివారం నాయుడుపేట పట్టణంలోని జడ్పీ హైస్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 175 మంది విద్యార్థుల్లో పల్లవి ఒకరు కావడం జిల్లా విద్యారంగానికి గౌరవకరం అన్నారు.ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థులు స్పీకర్‌గా, ప్రొటెమ్ స్పీకర్‌గా,మంత్రులుగా,ప్రతిపక్ష నాయకులుగా విభిన్న పాత్రలు పోషిస్తూ శాసనసభ కార్యకలాపాలను అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు.పల్లవి తన పాత్రను అత్యుత్తమంగా నిర్వర్తించి అందరి ప్రశంసలు అందుకోవడం అభినందనీయం అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, ప్రసంగ నైపుణ్యం ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ అసెంబ్లీ ఒక గొప్ప వేదిక అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తమ ప్రభుత్వం తీసుకున్న అత్యున్నత నిర్ణయాల్లో ఒకటి అని పేర్కొన్నారు.అలాగే ఎమ్మెల్యే విద్యాశాఖకు ధన్యవాదాలు తెలియజేసి ఇలాంటి మరెన్నో కార్యక్రమాల్లో మరింత మంది విద్యార్థులు పాలుపంచుకునేలా అవకాశాలు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామదేవత పోలేరమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని విన్నమాల గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రామదేవత పోలేరమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కంప సుధాకర్ – నాగరత్నమ్మ దంపతులతో పాటు వారి



కుమారులు గోపినాథ్, హర్షవర్ధన్ దంపతులతో పాటు గ్రామ పెద్దలు తదితరులతో కలిసి నూతనంగా నిర్మించిన ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుధాకర్ స్వగ్రామమైన విన్నమాలలో ఆయన సొంత నిధులు వెచ్చించి ఆలయ నిర్మాణ పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 20వ తేదీ నుంచి రెండు రోజుల పాటు పోలేరమ్మ, పోతురాజుల విగ్రహాలకు ప్రాణప్రతిష్ట జరిపి కుంభాభిషేక వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. తాను పుట్టి పెరిగిన గ్రామానికి తనవంతుగా సహాయక సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ధర్మకర్త వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద కలశ, గణపతి హెూమపూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆలయ ధర్మకర్తలుగా గ్రామానికి చెందిన ఆరుమంది దంపతులచే ప్రమాణస్వీకారం చేయించారు. విన్నమాల గ్రామానికి చెందిన సుధాకర్ తన సొంత నిధులు వెచ్చించి పోలేరమ్మ ఆలయాన్ని నిర్మాణం చేపట్టారని ఆయనకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళ్లలా ఉండాలని నెల్లూరు జయరామయ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెదకాపు అవరభూమి శ్రీనివాసులురెడ్డి, బాలకిష్టయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల చట్టాలను కాల రాయడం దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** టిటిడి పారిశుద్ధ కార్మికులను దారుణంగా హింసిస్తుందని బహుజన కార్మిక



ఫెడరేషన్ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్, హైకోర్టు న్యాయవాది చింతమాకుల పుణ్యమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. టిటిడి పరిస్థితి కార్మికుల సమావేశం ఆదివారం యూత్ హాస్టల్ వేదికగా జరిగింది. టిటిడి కార్మికుల చట్టాలను యాజమాన్యం ఉల్లంఘిస్తుందని ఆరోపించారు. కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా వారికి జీతాలు సకాలంలో చెల్లించలేదని మండిపడ్డారు. బస్సు పాసులు, ఈఎస్ఐ, పిఎఫ్ తదితర విషయాలు వారికి వర్తింప చేయలేదని ఎ1 సర్వీసెస్ యాజమాన్యం కార్మికులందు వివక్షత చూపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుజన కార్మిక ఫెడరేషన్ రాబోయే రోజుల్లో ఉగాది హక్కులకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి పద్మనాభం, సహాయ కార్యదర్శి రఘురాములు, చిత్తూరు ఉమ్మడి జిల్లా బహుజన కార్మిక ఫెడరేషన్ కన్వీనర్ నాంపల్లి శివాజీ, కార్మిక నాయకుడు చింతమాకుల రెడ్డప్ప, పారిశుద్ధ కార్మికుల నాయకురాలు హరిప్రియ, సెందిల్ కుమార్, వెంకటేష్, 200 మంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో జోన్ అడ్వైజరీ సమావేశం



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఆదివారం సాయంత్రం స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని యూత్ హాస్టల్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీశ్రీనివాస ఆద్వర్యంలో జోన్ అడ్వైజరీ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 317ఇ తిరుపతి జిల్లా ప్రతినిధులు విచ్చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ మన జోన్‌లో లయన్స్ క్లబ్ కార్యక్రమాలు మరింత ముమ్మారం చేయాలని, రాబోయే రోజులలో పేదవాని ఆకలి తీర్చేందుకు లయన్స్ క్లబ్ సభ్యులందరూ నడుంకట్టి పనిచేయాలనీ పిలుపునిచ్చారు. అలాగే రక్తదానాలు. కంటి చూపు విద్యాపరమైన సహాయం చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు మక్కిన భాస్కర్, ఆర్కాట్ కృష్ణప్రసాద్,చిట్టిబాబు రెడ్డి, రాజేంద్రప్రసాద్, సోమయ్య,వాసు, రాజు,శాంతి నాడార్,జగన్నాధం, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీజీఆర్‌ఎస్ రద్దు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** "మొంథా" తుఫాను కారణంగా మండలంలో ప్రతి సోమవారం నిర్వహిచించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు రద్దు చేయడం జరిగిందని తహసీల్దార్ సి హెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు "దిత్వా" తుఫాను కారణంగా సహాయకచర్యలలో ఉన్నందువలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండలంలో రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు.



# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## కూరపాటి శంకర్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో తుఫాన్‌కారణంగా భారీ వర్షాలు కురస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ కూరపాటి శంకర్ రెడ్డి ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ శ్రీలంక సమీపంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా వాయుగుండంగా మారే అవకాశం ఉందని, ఫలితంగా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికకు జారీ చేసిందని కూరపాటి శంకర్ రెడ్డి తెలిపారు. అందువల్ల తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంతో పాటు, రాయల సీమ జిల్లాల్లో తుఫాన్ ప్రభావం కారణంగా భారీ గాలులు, వర్షాలు కురిసే అవకాశమున్నది. దయచేసి ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు అవసరాలు లేకుండా ఇంటి బయటకు వెళ్లకుండా ఉండాలని, పాత గృహాలు, పూరి ఇళ్లలో నివసిస్తున్న వారు సమీపంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శరణాలయాలకు మార్చుకోవాలని, విద్యుత్ తంతులు, చెట్లు, నీటితో నిండిన ప్రదేశాలకు దూరంగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ కూలీలు, పశుగ్రాసం కోసం బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ముఖ్యంగా, సంబంధిత ప్రభుత్వాధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షించాలని శంకర్ రెడ్డి కోరారు.



# దిత్వా తుఫాను నేపథ్యంలో జిల్లా ప్రజలకు పోలీసు యంత్రాంగం భద్రతా సూచనలు

## జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల సమయంలో, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, పిచ్చటూరు, అరనియార్ డ్యామ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను స్వయంగా పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఆరణ్య రిజర్వాయర్ కెపాసిటీ 1.8 టీఎంసీ కాగా ప్రస్తుతం 1.6 టీఎంసీకు చేరుకోవడంతో వరద నీరు పెరిగే అవకాశాలు ఉన్నాయని గుర్తించారు. దీనితో ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, అత్యవసర పరిస్థితులు వస్తే గేట్లను ఎత్తివేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇప్పటికే 400 క్యూసెక్స్ నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈరోజు రేపు తుఫాను ప్రభావం కొనసాగనున్నందున ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసర అవసరాలకే బయటకు రావాలని సూచించారు. ముఖ్యంగా వాగులు, వంకలు, కల్వర్టు, బ్రిడ్జిల వద్ద నీటి మట్టం పెరిగే ప్రమాదం ఉన్నందున ఎప్పుడూ వెళ్లే దారే కదా అని భావించి ప్రవాహం ఉన్న ప్రదేశాల్లో దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు, ఫైర్‌సర్వీసులు, 108అంబులెన్స్, ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండగా, ప్రమాద ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుపహారా పర్యవేక్షణ నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తిరుపతి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 80999 99977 ఎమర్జెన్సీ నంబర్ 112, తిరుపతి జిల్లా కలెక్టరేట్ కంట్రోల్‌రూమ్0877-2236007లను సంప్రదించాలన్నారు.





**ప్రజలు పాటించవలసిన నియమాలు...** తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలి. వాగులు, వంకలు, చెరువులు, డ్యామ్‌లు, రిజర్వాయర్లకు దూరంగా ఉండాలి. రాత్రి వేళల్లో అవసరం లేని ప్రయాణాలు మానుకోవాలి. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన, తీగలు పడిపోయిన ప్రాంతాలకు వెళ్లరాదు. భారీ వర్షాలు, నీటి మట్టం పెరుగుదల గమనించిన వెంటనే సురక్షిత ప్రదేశాలకు మారాలి. ప్రమాద ప్రాంతాలకు వెళ్లి ఫోటోలు/వీడియోలు తీయడం పూర్తిగా నిషేధం. ఏవైనా ప్రమాద సూచనలు గమనించిన వెంటనే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

# తుఫాన్ కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ఎంపీడీఓ శేఖర్ నాయక్

**తడ, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ కారణంగా మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజా పరిషత్ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది విద్యాశాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజలకు ఇబ్బంది కలగకుండా పాఠశాలల తాళాలు అడిగినప్పుడు వెంటనే వారికి అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో శేఖర్ నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో రెహబులేషన్ కేంద్రాలు గుర్తించిన పాఠశాలల వారు ఆయా పాఠశాలల సిసిహెచ్ వారికి వంట తయారు చేయుటకు సూచనలు ఇచ్చి సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా నేడు పీజీఆర్ఎస్ రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాను కారణంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పిజిఆర్ఎస్) రద్దు పరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు దిత్వా తుఫాను కారణంగా సహాయక చర్యలలో ఉన్నందు వలన ప్రజలెవ్వరికీ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా రద్దు చేశామన్నారు. ఈ అంశాన్ని ప్రజలందరూ గమనించి జిల్లా, రెవెన్యు, మండల కేంద్రాలకు వెళ్లరాదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# పేట మున్సి పాలిటీలో ముందస్తు చర్యలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలో దిత్వ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట మున్సిపాలిటి కమిషనర్ కె.చిన్నయ్య, ఆదివారం పట్టణ ప్రాంతంలో వాడ, వాడలా తిరుగుతూ ప్రజలకు తుఫాన్‌పై సూచనలు సుహాలు ఇస్తూ సాగుతున్నారు. తుఫాన్ కారణంగా పట్టణ పరిసర ప్రాంతాలలో వర్షప నీరు నిల్వ లేకుండ జేసీబీలతో ముందస్తుగా చర్యలు చేపట్టారు. మూడు రోజులు పాటు మీ ప్రయాణాలను వాయిదా వేసుకోవన్నారు. మరి ముఖ్యంగా నదులు, కాలువులు, పుల్లుగా ప్రవహిస్తుండంతో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవలన్నారు. ఏదైన అత్యవసర పరిస్థులలో తప్పా బయటకు పోవద్దన్నారు.



# కలెక్టర్ గారు సింహాచలం కండ్రిగ దళితులకు న్యాయం చేయండి

## జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం సింహాచలం కండ్రిగ ప్రజలను శ్రీకాళహస్తి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు 144 సెక్షన్ విధించి అనేక కష్టాలకు గురిచేస్తున్నారని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫారెస్ట్ అధికారులు, ఆగస్టు 20న సింహాచల గ్రామ హరిజన వాడ ప్రజలను చర్చలకు పిలిపించి ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో సాక్షాత్తు కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో, స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో వాళ్లకి ఒకటిన్నర ఎకరా బదులు రెండు ఎకరాలు భూమి ఇస్తానని హామీ ఇచ్చారు. అది లేనియెడల ఇప్పుడున్న భూమిలో విఎస్ఎస్ ద్వారా చెట్లు పెట్టించి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని అక్కడ గ్రామ ప్రజలకు ఇస్తామని చెప్పిరు. కానీ ఈరోజు వారిని ఊరు నలుమూలలు నుంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కనీసం మహిళలు మలవిసర్జనకు వెలుపలికి వెళ్లాలన్న నిబంధనలో చేయడం, పాడి పశువులను మేతకు వెళ్లడానికి కూడా అంగీకరించకుండా చేస్తున్నారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి తరుణంలో మాకు మరణమే శరణమని తమ గోడును జై భీమ్ ఆర్మీ వద్ద విన్నవించుకున్నారు. వారు అభ్యర్థన విని మేము గ్రామాన్ని పరిశీలిస్తే అక్కడ వాతావరణం చూసి మేము కూడా ఆశ్చర్యానికి గురికావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామస్తుల వాంగ్మూలం ప్రకారం ఆ గ్రామ ప్రజలకు 1998 వసంవత్సరంలో భూపంపిణీ పథకంలో 90 కుటుంబాలకు ఒక కుటుంబానికి ఒకటిన్నర ఎకరా చొప్పున భూ పంపిణీ జిలానిబాష ఎమ్మార్వో ఆధ్వర్యంలో పట్టాలు ఇప్పించి ఆ భూమీమ్మిద సర్వహక్కులు కల్పించారు. ఆ నాటి నుండి ఈరోజు వరకు ఆ భూములను నమ్ముకుని జీవనం సాగిస్తున్న ప్రజలు, కానీ మన్నవరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత అక్కడున్న భూములకి రెక్కలురావడంతో అప్పటినుండి ఇప్పటివరకు వాళ్లను ఇబ్బంది పెడుతూ, వాళ్లకిచ్చిన భూముల్లోకి రైతులను అడుగు పెట్టనీయకుండా, భయభ్రాంతులకు గురి చేస్తూవచ్చారు. అటువంటి తరుణంలో స్వయంగా కలెక్టర్ శ్రీకాళహస్తి పట్టణానికి విచ్చేసి మేమున్నామని భరోసా ఇచ్చి మేము మీ సమస్యను ఒక నెల రోజులు లోపల పరిష్కరిస్తామని చెప్పి ఈరోజు మడమతిప్పినారని రైతుల ఆందోళనకు గురవుతున్నారు. కనీసం ఇప్పుడున్న భూముల్లో యుగలిప్టస్ చెట్లను పెట్టి తద్వారా వచ్చే ఆదాయం ప్రజలకు అందిస్తామని చెప్పారు. శ్రీకాళహస్తి ఫారెస్ట్ రేంజర్ ఆ ప్రదేశంలో ఈగలిప్టస్ చెట్లు పెట్టకపోగా, 144 సెక్షన్ పెట్టి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి సింహాచల ప్రజలను ఆదుకోవాలని, లేకపోతే ఆ గ్రామ ప్రజలకు మరణమే శరణమన్నారు. ఇదే జరిగితే ప్రభుత్వ అధికారుల మీద, ప్రభుత్వం మీద ఉన్న నమ్మకాన్ని ప్రజలు కోల్పోతారని తెలియజేశారు.



# దిత్వా తుఫాన్‌తో జాగ్రత్త వహించండి : కిలారి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్‌తో మండలంలోని ప్రజలు జాగ్రత్త వహించాలని తల్వాయిపాడు గ్రామానికి చెందిన నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు తల్వాయిపాడు గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. వారు మాట్లాడుతూ తుఫాన్ పట్ల ఏమైన సమస్యలు ఉన్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో తప్ప ఎవరు ఇంట్లో నుండి బయటకు రావద్దని గ్రామ ప్రజలకు తెలియచేశారు. దిత్వా తుఫాన్ పట్ల ప్రజలు ఏమైనా సమస్యలు ఎదుర్కుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి తిరుమల రావు, నాయకులు బాలయ్య, భాస్కర్, గంగాబత్తిన శ్రీనివాసులు, కన్నడి శ్రీనివాసులు, కర్పూరం వెంకటాచలపతి, కిలారి పెంచలయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దళితులపై పూతలపట్టు ఎమ్మార్వో దౌర్జన్యం

**ఐరాల, (మేజర్‌న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు సమస్యలను ఆన్‌లైన్ ద్వారా త్వరగా పరిష్కరించాలని ఎంతో దృడకల్పంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజలసమస్యల పరిష్కారవేదికను జిల్లా, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు పక్కదారి పట్టిస్తు ఫిర్యాదు దార్లు పేర్లుతో పోర్జీతో సంతకాలు చేసి సమస్యను పరిష్కారం చేసినట్లు తప్పుడు నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించుతున్నారని జిల్లా కలెక్టర్ గారైన స్పందించి మాసమస్య పరిష్కరించాలని పూతలపట్టు మండలం వజ్జిరెడ్డిపల్లి హరిజనవాడాలో నివాసమున్న కె.వినాయక, భార్య కె.నిర్మల అనే భాదితులు విజ్ఞప్తి చేస్తున్నారు. భాదితులు కథనం మేరకు 2025 సెప్టెంబర్ 17 వతేది బుధవారం నేటి జాతీయ తెలుగు దినపత్రికలో **"కలెక్టర్ గారు కరుణించండి!"** అనే శీర్షిక వెలువడిన సంగతిని పూతలపట్టు తహశీల్ధార్ రమేష్‌బాబు, మండల సర్వేయర్ సి.చంద్రశేఖర్‌లు స్పందించినారు. దీనితో 2025 సెప్టెంబర్ 22వతేది సోమవారం సాయంత్రం4 గంటలకు వజ్జిరెడ్డిపల్లి హరిజనవాడకు వెళ్లి మొక్కుబడిగా విచారణ చేసి నామమాత్రంగా సర్వే చేసి మాపైనే పత్రికల్లో వేసే స్థాయికి వెళ్లినారా మీ ఇంటి పట్టా రద్దు చేసి పక్కఇంటి భారతికి ఇస్తాం జిల్లా కలెక్టర్ నాకు బాగా క్లోజ్ అని మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోండి, మమ్ములను ఎవ్వరు ఏమి చేయలేరు, మేము దళిత కుటుంబానికి చెందినవారని మమ్ములను అసభ్యకరంగా మాట్లాడి మామనోభావాలు గాయపడే విధంగా మాపై తహశీల్ధార్ రమేష్‌బాబు, మండల సర్వేయర్ సి.చంద్ర శేఖర్‌లు దౌర్జన్యం చేశారని భాదితులు నిర్మల వినాయకలు మేజర్‌న్యూస్‌తో కంటితడి పెట్టారు తమకు న్యాయం చేయాల్సిన అధికారులే అన్యాయం చేస్తున్నారు అంటే మేమి కుటుంబ సమేతంగా ఆత్మహత్యలు చేసుకోవడమే శరణ్యమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు పూతలపట్టు మండలం వజ్జి రెడ్డి పల్లి హరిజన వాడాలో డోర్ నెంబరు 14-6 నందు స్థిరకాపురం ఉన్న కె.వినాయక భార్య కె.నిర్మల అనే వారు నివాసం ఉన్న ఇంటి స్థలం లేట్ పి.వెంకటయ్య కుమారుడు లేట్ పి.శంకరయ్య పేరుమీద ఒడ్డిపల్లి రెవెన్యూ లెక్కల దాఖలలో సర్వేనెంబరు 437 నందు ఉన్న ప్లాట్ నెంబరు 7లో 3 సెంట్లు విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని విహెచ్ నెంబరు 206/95, 1995 నవంబరు 27 వతేదిన అప్పటి పూతలపట్టు మండల తహిశీల్దార్ ఇంటి నివాసం కోసం ఇంటి పట్టా మంజూరు చేశారు. అయితే మాఇంటి పక్కన ఉన్న పొమ్మల బీసీ కులానికి చెందిన (1).భారతి భర్త రామచంద్రయ్య, (2)రామచంద్రయ్య, ఢిల్లీబాబు తండ్రి




రామచంద్రయ్య, బాలయ్య తండ్రి లేట్ శంకరయ్యలు కలిసి ఒక సెంటు విస్తీర్ణం గల స్థలంను ఆక్రమించు కొనడంతో పాటు మాపట్టా భూమిని ఆక్రమించుకొని 500లోడ్లు మట్టి దౌర్జన్యంగా తరలించుకున్నారు. 2022 సంవత్సరం నుంచి నన్ను నాకుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించడమే కాకుండా నన్ను నాభర్తను కత్తితో నరికి సంపుతామని ప్రతి రోజు బెదిరించి అసభ్యకరంగా మాట్లాడుతున్నారు. మూడు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారి, పూతలపట్టు తహిశీల్ధార్, పూతలపట్టు పోలీసులకు అనేకసార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేసిన ఒడ్డిపల్లి సచివాల యంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయం సర్వేయర్ అవినాష్ అనే వ్యక్తి, పూతలపట్టు మండల సర్వేయర్ గతంలో ఉన్న గోపి, ప్రస్తుతం తహశీల్ధార్, రమేష్‌బాబు, మండల సర్వేయర్ చంద్రశేఖర్, డిప్యూటీతహశీల్ధార్ కవిత, పూతలపట్టు పోలీసులు కలిసి అక్రమాదార్లుతో కుమ్మకై వారి నుంచి మాముళ్ళుతీసుకొని సమస్యను పరిష్కారం చేసినట్లు మాసంతకాలు పోర్జీ చేసి నివేదికలను తయారుచేసి జిల్లా అధికార్లుకు పంపినారు. కనీసం సంఘటన స్థలానికి వచ్చి ఇరువర్గాల వారిని విచారణ జరపకనే సమస్య పరిష్కారం చేసినట్లు నివేదికలను ఎందుకు పంపారని ప్రశ్నించడంతో వారు నీ నర్సు ఉద్యోగం ఊడకొట్టతా మని అసభ్యకరంగా మాట్లాడి బెదిరిస్తున్నారన్నారు.


భాదితులు కె.నిర్మల,కె వినాయక

మేము చాలా నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వారు నేను ప్రస్తుతం కడపజిల్లా నందు నిమ్స్ ప్రభుత్వ ఆస్పత్రిలో జిఎన్ఎం నర్సుగా ఔట్స్ సోసింగ్ పద్దతిలో విధులు నిర్వహిస్తూ మాకుటుంబాన్ని పోషిస్తు న్నాను. మాకు ఎలాంటి స్థిరా స్తులు లేవు. మా ఇల్లే మా అస్థి అనుకున్నాము. దీనిని ఆశ్రగా తీసుకున్న సర్వేయర్‌లు, పోలీసులు మా ప్రధానాకార్యాలయానికి ఫిర్యాదు చేసి ఉద్యోగం లేకుండా చేస్తామని అసబ్యకరంగా మాట్లాడి హెచ్చరిస్తున్నారు. దీంతో మాకు ఎటువంటి న్యాయం చేయలేని మేము మాకు ఉన్న రెవెన్యూ రికార్డ్లు ప్రకారం సర్వే చేసి ఆక్ర మణ తొలగించి అద్దులు చూపి మాకు న్యాయం చేయాల ని 2025 ఆగస్టు 8న ముఖ్యమంత్రికి పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సెల్ సిస్టంకు ఆన్లైన్ ద్వారా పిర్యాదు చేయగా సమస్యపరిష్కారం గడువు తేది 2025 సెప్టెంబర్ 29 వతేది ఇచ్చారు. అయితే పూతలపట్టు రెవెన్యూశాఖ వారు సమస్య ఉన్న స్థలానికిరాకనే ఎటువంటి విచారణ జరప కనే సమస్య పరిష్కారం చేసినట్లు పైఅధికార్లుకు నివేదిక పంపారు. అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ డిజిపికిఅన్లైన్ ద్వారా 2025 ఆగస్టు 8వతేది స్థలం అక్ర మదార్లు నుంచి ప్రాణరక్షణ కల్పించి తమకు న్యాయం చేయాలని పిజిఅర్ఎస్‌కు ఫిర్యాదు చేయగా సమస్య పరి ష్కారం గడువు 2025 ఆగస్టు 11 వతేది ఇచ్చారు. అలాగే 2025 ఆగస్టు 15 వతేది ఎస్సి,ఎస్టీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ఫలితంలేదు. అదేవిధంగా 2025 ఆగస్టు 26 వతేది రాష్ట్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ ఆన్లైన్ పిజిఆర్ఎస్‌కు పిర్యాదుచేశాను. సమస్య పరిష్కారం గడువు తేది 2025 సెప్టెంబర్10 వతేది ఇచ్చారు. నాఫిర్యాదు మేరకు 2025 సెప్టెంబర్ 10వతేది చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఇరువర్గాల వారిని పిలవకుండా ఎటువంటి విచారణ జరపకుండా నేను దళితురాలని నన్ను మాత్రం పిలిపించి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకొని ఫోటో తీసుకొని సంతకాలు చేయమని చెప్పినారు. సార్ నాసమస్య పరిష్కారం చేయకనే నేను సంతకం ఎందుకుచేయాలని ప్రశ్న ఇస్తే 2025 సెప్టెంబర్ 11తేదిగురువారం పూతలపట్టు రెవెన్యూ శాఖ వారు వచ్చి మీ రికార్డు ప్రకారం సర్వేచేసి హద్దులు చూపి మీకు న్యాయం చేస్తారని పంపారు. సంభదిత పూతలపట్టు తహిశీల్ధార్ రమేష్ బాబు, సి.చంద్రశేఖర్‌లు 2025 సెప్టెంబర్ 22 వతేది సోమవారం సాయంత్రం మొక్కుబడిగ వచ్చి ఇరువర్గాల వారిని విచారించి మావద్ద స్టేట్‌మెంట్ రికార్డు చేయకనే ఫోటోలు తీసుకొని నామమాత్రంగా సర్వేచేసి మాపైనే తహశీల్ధార్, రమేష్ బాబు, మండల సర్వేయర్ చంద్రశేఖర్‌లు కలసి మాపై పత్రికల్లో వేపిస్తారా మీఇంటి పట్టా రద్దు చేస్తాము, మీకు దిక్కున్న చోటచెప్పుకోండంటూ అసభ్యకరంగా మాట్లాడి మాపై దౌర్జన్యం చేసినారని కాబట్టి ఇప్పటికైనా సభందిత జిల్లా స్థాయి అధికార్లు స్పందించి మాపై దౌర్జన్యం చేసి అసభ్యకరంగా మాట్లాడి అవమానం పరిచిన పూతలపట్టు తహశీల్ధార్ రమేష్ బాబు,మండల సర్వేయర్ సి చంద్ర శేఖర్ లపై విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని భాదితులు కె.నిర్మల,కె వినాయకలు కోరుతున్నారు. భాదితులు కె.వినాయక, కె నిర్మల కోరుతున్నారు.

# జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అసోసియేషన్ చైర్మన్‌గా జీఎం.రాజు ఏకగ్రీవం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల అసోసియేషన్ జిల్లా నాయకులుగా జిఎం.రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక చిత్తూరు మార్కెట్‌యాడ్‌లో ఎడి కార్యాలయంలో జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో జిల్లా అసోసియేషన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్గా కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం.రాజులతోపాటు జిల్లా నాయకత్వాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, అసోసియేషన్ వైస్ చైర్మన్‌లుగా రాజన్న, శ్రీనివాసులు పలమనేరు మార్కెట్ కమిటీ, సోమల మార్కెట్ కమిటీ ప్రధాన కార్యదర్శి సమీపతి – పుంగనూరు మార్కెట్ కమిటీ సభ్యులు ఝాన్సీ వెంకటేష్ యాదవ్, భాస్కర నాయుడు,బంగారుపాళ్యం, కృష్ణమ నాయుడు, రాజమ్మ, ఎస్.కె.సుజాత, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ చైర్మన్ జియం.రాజు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు వైసీపీ పరిపాలనలో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను నీరుగార్చి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా రైతులను అప్పులఊబిలో నెట్టేసిన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మార్పును తీసుకురావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సహకారంతో నూతన వ్యవసాయ మార్కెట్ విధానాలను రూపొందించి దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, రైతులకు అండగా ఉండి మార్కెట్లలో రైతులకు వసతుల సౌకర్యం మెరుగుపరిచి రైతులు పండించిన పంటలను ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు ఎగుమతులు చేయుటకు అన్ని విధాలుగా రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ వ్యవసాయ రైతులు ఆర్థికంగా ఎదుగుదలకు మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా మాకు అప్పగించిన బాధ్యతలను రైతులకు వ్యాపారులకు వారధిగా ఉండి రైతులు పండించిన పంటలను లాభసాటి మార్కెటింగ్ చేయుటకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో అన్ని మార్కెట్లలో నూతన వ్యాపార పద్ధతులను ఆధునికరించి, మార్కెట్ యార్డుల నందు ప్రహరీ గోడలు మార్కెటింగ్ భవననిర్మాణాల పనులు మంజూరు చేయించి మార్కెటింగ్ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మార్కెటింగ్ ఆదాయం ఆదాయం పెరుగుటకు చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు.





# అక్కడ ఆయన చెప్పిందే వేదం..!

## ఆయనే భ్రష్టుపట్టించారా..?

(మొదటిపేజీ తరువాయి)

కూటమి సర్కార్ ఏర్పడిన నాటి నుంచి వర్సిటీల పరిస్థితి దారుణంగా తయారైం. ప్రధానంగా వేక్ వర్సిటీలో గతంలో ఎన్నడూలేని విధంగా రాజకీయ నాయకుల జోక్యం సృతి మించడంతో వర్సిటీ పరిస్థితి దయనీయంగా మారిం. వర్సిటీ నియమనిబంధలకు విరుద్ధంగా వేదంపై ఎటువంటి అవగాహన లేని వ్యక్తిని, గణితశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న వ్యక్తిని రాజకీయ నాయకుల ప్రాధ్బలంతో వేక్‌వర్సిటీకి రిజిస్ట్రార్‌గా నియమించ డంపై అప్పుడే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో వీసీని ఎలాగైనా తొలగించి వర్సిటీని తమ ఆధీనంలోకి తీసుకోవాలనే దురుద్దేశంతో ఆయన పక్కా ప్రణాలిక రచించారు. టీటీడీ బోర్డు చైర్మన్‌కు ప్రభుత్వానికి తప్పుడు సమాచారం అందించి వీసీని తొగించడంలో ప్రధాన పాత్ర వహించారు. పడకేసిన పరిశోధనలు... ఊసేలేని సదస్సులు వేదిక్ వర్సిటీలో గత ఏడాగా పరిశోధనలు పడకేశా యి. నూతన పరిశోధన మాట దేవుడెరుగు జరుగుతున్న పరిశోధ నలు సైతం ముందుకు సాగడం లేదు. కనీసం పరిశోధనలను ప్రోత్సహించే నాధుడే కరువయ్యారు. ప్రస్తుతం పరిశోధన చేస్తున్న విద్యార్థులకు సైతం తగిన ప్రోత్సహకం లేకపోవడంతో విద్యార్థులు ఏమి చేయాలో తెలియ దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నట్టు వర్సిటీలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఏడాదిగా వర్సిటీ ఎటువంటి జాతీయ, అంతర్జాతీయ సదస్సు నిర్వహించకపోవడంతో అటు అధ్యాపకులు, ఇటు విద్యార్థులు వర్సిటీభవిత వ్యం ఏమిటో అంటూ చర్చించుకుంటున్నారు. వేదం అభ్యసిస్తున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా



మారిందని గత ఏడా నుంచి యూజీ, పీజీ కోర్సులలో సైతం అడ్మిషన్లు భారీ స్థాయిలో పడిపోయాని బోధన, బోధనేతర సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఉపాధి, ఉద్యోగావ కాశాలకు నోచుకోని విద్యార్థులువేదిక్ వర్సిటీలో పీజీ, యూజీ, పీహెచ్ డీ పూర్తి చేసిన విద్యార్థుల పరిస్థితి దారుణంగా తయారైం. వర్సిటీలో పలు కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వర్సిటీ క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా దేశంలోని పలు ఆలయాల్లోనూ, వేద పాఠశాలల్లోనూ, పూజారులుగా, ఉపాధ్యాయులుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాల్సి ఉం. కాని గత ఏడాకి వర్సిటీలో కనీసం క్యాంపస్ డ్రైవ్ లు చేపట్టిన దాఖలాలు లేకపోవడం దారుణం. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడా క్రమం తప్పకుండా ప్రాంగణ ఎంపికలు చేపట్టడం తో కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలను కల్పించారు. దీంతో వర్సిటీలో కోర్సు పూర్తి చేసిన ప్రతి విద్యార్థి వంద శాతం ఉపాధి లభించేది. ప్రస్తుతం చంద్రబాబు సర్కార్ రాజకీయ జోక్యంతో వర్సిటీ నిర్వీర్యం దిశగా కొనసాగుతుందని వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

# భక్తి శ్రద్ధలతో జాతర వేడుకులు జరుపుకోవాలి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ జాతర వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సిఐ సురేష్ కుమార్ అన్నారు. మంగళ వారం రాత్రి నుండి బుధవారం వరకు జరుప తలపెట్టిన జాతర వేడుకలకు 100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ ను దారిమళ్ళించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రదేశాలలో పోలీసు పికెట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతర వేడుకల నేపథ్యంలో కొంత మందిని బైండోవర్ చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా ఆకతాయి చర్యలకు పాల్పడినా, ఘర్షణలకు ప్రయత్నించినా కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడినా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకోవాలని హితవు పలికారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# శ్రీకాళహస్తి ఏఎంసి డైరెక్టర్‌గా కే కే భాగ్యలక్ష్మి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామానికి చెందిన కేకే భాగ్యలక్ష్మిని మహిళా కోట క్రింద శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఎంపిక చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమెను డైరెక్టర్‌గా నియమించింది. ఆమె భర్త కేకే రమణ తెలుగుదేశం పార్టీలో కీలకంగా ఉన్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి విజయానికి ఎనలేని కృషి చేశారు. దీంతో ఎమ్మెల్యే ఆ కుటుంబానికి డైరెక్టర్ పదవిని ఇచ్చారు. ఈ సందర్భంగా కేకే రమణ ఆయన సతీమణి కేకే భాగ్యలక్ష్మి బొజ్జల సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ కుటుంబానికి డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పారు అనంతరం ఎమ్మెల్యేను దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుకు సన్మానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం చెందిన వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ రవి రాజు భీమవరంలో తన ఇంటి వద్ద రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు నడింపల్లి యువరాజు, కృష్ణమరాజు విశ్వనాథరాజు కలిసి సన్మానించారు.

# ఎమ్మెల్యే, మాజీ ఎంపీని కలిసిన వెంకటసుబ్బయ్య యాదవ్ దంపతులు



ఓజిలి, మేజర్ న్యూస్: మానవాళి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ వంకాయలు మధుసూదన్ రావు కుమారుడు చంద్రహాస్, ప్రవళిక వివాహానికి నాయుడు ఫంక్షన్ హాల్‌కి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం లను తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ దంపతులువివాహ వేడుకల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే , మాజీ ఎంపీతోపాటు తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ దంపతులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నూతన వధూవరులను తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ దంపతులు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని ముత్తుకూరు క్రాస్ లో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలం లోని ఓబులాపురం గ్రామానికి చెందిన అంజి అనే వ్యక్తి టూ వీలర్ పై ముత్తుకూరు నుండి వస్తూ ఎదురుగా వస్తున్న టెన్ వీలర్ లారీ ఢీకొట్టడంతో స్పాట్లో మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియవలసి ఉంది.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని కోడివాక గ్రామంలో ఆదివారం షిరిడి సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. దాతలు కోట మండలం విద్యానగర్ గ్రామానికి చెందిన చిల్లకూరు సాయిరెడ్డి దాతృత్వంతో దాదాపు 50 మంది పేద వృద్ధులకు దుప్పట్లును సంస్థ ప్రతినిధులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అల్లం రమణయ్య, ప్రతినిధులు పెల్లూరు కోటిరెడ్డి, వెంపులూరు బాబురావు, పెళ్లూరు బాబురెడ్డి, అల్లం శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిత్తూరును ఐటీ హాబ్‌గా మార్చాలన్నదే నా లక్ష్యం : ఎమ్మెల్యే గురజాల



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చెన్నై, బెంగళూరు వంటి మెట్రో మహా నగరాల మధ్య ఉన్న చిత్తూరును ఐటీ హాబ్‌గా మార్చాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఆదివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని విద్యార్థులు, యువతతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా చిత్తూరులో విద్యా అవకాశాలు, విద్యార్థుల లక్ష్యాలు, అందుబాటులో ఉన్న నైపుణ్యాలు, ఇంకా ఎలాంటి సౌకర్యాలు అవసరం, యువత ఆకాంక్ష తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. యువత, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా చిత్తూరును అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి, సౌకర్యాల కల్పన కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. చెన్నై, బెంగళూరు వంటి మెట్రో మహా నగరాల మధ్య ఉన్న చిత్తూరులో ఐటి, పారిశ్రామికపరంగా కంపెనీలు



వస్తాయన్నారు. చిత్తూరును ఐటీ హబ్‌గా మార్చేందుకు.. సంప్రదింపులు జరుపుతున్నామని, విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. చిత్తూరులో క్రమంతప్పకుండా జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. 96 మందికి ఉద్యోగ నియామకాలు.. ఆదివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 96 మందికి ఉద్యోగ నియామక పత్రాలను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అందించారు. జాబ్ మేళాలో మొత్తం 167 మంది రిజిస్టర్ చేసుకోగా.. టాటా, విప్రో వంటి 11 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిఎస్డివో గుణశేఖర్, డీపీవో చైతన్య, కార్పొరేటర్ శశి, తెదేపా నగర అధ్యక్షుడు నరేష్, చిత్తూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లీలావతి, ఉపాధ్యక్షులు వరలక్ష్మీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# స్వామి, అమ్మవార్లు దర్శనంనకు వచ్చు భక్తులు దేవస్థానం వెబ్సైట్, వాట్సాప్ నంబర్లు ద్వారా వసతులు పొందవచ్చును

**– ఈఓ టి బాపిరెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు విచ్చేయు భక్తులు వెబ్ సైట్, వాట్సాప్ ద్వారా సేవలు, ప్రసాదములు, దర్శనం, వసతి సౌకర్యం నమోదు చేసుకొనుటకు ఏర్పాటు చేయడమైనది అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు ఈ క్రింద తెలిపిన వాట్సాప్ నెంబర్ 95523 00009 సందర్శించి తద్వారా టిక్కెట్ నమోదు చేసుకోగలరు. సదరు టికెట్ ఆన్లైన్ లొ నమోదు చేసుకున్న భక్తులు యొక్క ఆధా ర్ కార్డ్ ఇతర వివరములు కౌంటర్ లొ పరిశీలించిన వెంటనే భక్తులను అనుమతించబడును. భక్తులు శ్రీస్వామి అమ్మవార్లు దర్శనం, సేవలు, ప్రసాదములు, రూమ్స్ కొరకు ఆన్లైన్ సేవలు వినియోగించగలరని కోరారు.

# తెల్ల గుండ్లపల్లిలో మన్ కీ బాత్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలం తెల్ల గుండ్లపల్లి గ్రామం లో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం వీక్షించారు. తెల్ల గుండ్లపల్లి బూత్ నెం బర్ 81 నందు మన్ కీ బాత్ 128 ఎపిసోడ్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని ఉద్దేశించి మాట్లాడగా బిజెపి కార్య కర్తలు, ప్రజలు కార్యక్రమాన్ని వీక్షించారు. హిమాలయాలు గురించి తమిళనాడుకు తంజావూరు సంస్కృతి గురించి వివరించారు. కార్యక్ర మంలో బిజెపి వార్డు మెంబర్ భాస్కర్, బూత్ అధ్యక్షుడు సుధాకర్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నెలవల



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మానవాళి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ వంకాయలు మధుసూదన్ రావు కుమారుడు చంద్రహాస్, ప్రవళిక వివాహం నాయుడుపేట పట్టణంలోని నాయుడు ఫంక్షన్ హాల్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికిసూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యంలను వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు, నాయుడుపేట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ ప్రసాద్ ,కొత్తచెరువు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉదయ్ కుమార్, మనవాలి తేదేపా నాయకులు ముసులూరు కమలాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా శ్రీకృష్ణ గీత మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత జయంతి సందర్భంగా పద్మావతి పాలిటెక్నిక్ కళాశాలలో శ్రీకృష్ణ గీత వైభవ్ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యువతలో ధర్మ భోధ, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతమ్మ తెలిపారు. డివైన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో భాగంగా ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించాలనే ప్రధానం ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భగవద్గీత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను పారాయణం చేశారు. ఈ కార్క్రమంలో అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మలబార్‌లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బాలాజీ కాలనీలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో మహిళలకు ప్రత్యేకంగా ప్రతిభందించేలా ఏర్పాటుచేసిన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనను కస్టమర్లు చే ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం హెడ్ రెజీష్ మాట్లాడుతూ షోరూంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అద్వితీయమైన బ్రాండెడ్ బంగారం, వజ్రాలు, అన్కట్ వజ్రాలు, జాతిరత్నాలతో కూడిన అరుదైన ఆభరణాలు ఈ ప్రదర్శనలో ఉంచామన్నారు. ఇందులో నగిషీ నైపుణ్యం, కళాత్మకత, సాంప్రదాయం, ఆధునికతల సమ్మేళనంగా నిలుస్తోందన్నారు. ఆభరణాల రంగంలో మలబార్ నమ్మకానికి, నాణ్యతకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో "మైన్" బ్రాండ్‌కు చెందిన వజ్రాభరణాలు వివాహాలు, పార్టీలు వంటి సంబరాలకు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలుస్తాయిన్నారు. ఈ సందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రతి బంగారు, అన్కట్, రత్నాభరణాల తయారీ చార్జీలపై 30 శాతం వరకు, వజ్రాభరణాలపై 30 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. ఈ ప్రదర్శన నవంబర్ 29 నుంచి డిసెంబర్ 7 వరకు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాం

**-కమిషనర్.. చిన్నయ్య**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం తుఫాన్ గా మారి సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధి లో అధికంగా వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని వాతా వరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది దీంతో మూడు రోజులు పాటు భారీ వర్షాలు, చలి గాలులు వీచే అవకాశం ఉందని దీంతో సూళ్లూరు పేట పురపాలక సంఘంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట పురపాలక కమీషనర్ కె. చిన్నయ్య, తెలిపారు. ఇందులో భాగంగా పట్టణ పరిసర లో తట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలకు 24 గంటలు అందు బాటులో అవసరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్పా బయటకు వెల్లకూడదని హెచ్చరించారు. పట్టణ ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పురపాలక సంఘం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ పోన్ నెంబరు ' 08623బి295456 కి పోన్ చేసే అవకాశం ఉందని కమీషనర్ తెలిపారు.

## దిత్వా తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రపత్తంగా ఉండాలి

**- సిఐ మురళి క్రిష్ణ**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున ..సూళ్ళూరుపేట ప్రజలు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ మురళీకృష్ణ కోరారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉండడంతో తమ ప్రయాణాలను మూడురోజుల పాటు వాయిదా వేసుకోవాలన్నారు. ప్రధానంగా కొత్తవ్యక్తులు ఎట్టి పరిస్థితులలో వాగులు దాటే ప్రయత్నం చేయరాదన్నారు, మీ పిల్లలను సరదా కోసం ఈతకు వెళ్లకుండా చూడాలని, పశువులు, గొర్రెల, కాపరులు కాలువలు, వాగులు, కాలంగి నదిలో దిగకుండా ఉండాలని చెప్పారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని మంగళంపాడు దొండకాలువ కాజ్‌వే ను ఆదివారం ఉదయం సీఐ మురళీకృష్ణ పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. మండలంలోని దొండకాలువ కాజ్‌వే, కాళంగి నది, పాములకాలువ, పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రస్తుతం కాళంగి నదిలో నీరు సాధారణంగా ప్రవహిస్తోందని ముందుగా జాగ్రత్తగా ఉండాలి సీఐ మురళి కృష్ణ తెలిపారు.

## ఏఎంసి డైరెక్టర్ భాగ్యలక్ష్మికి సన్మానం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మేర్లపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కేకే రమణ సతీమణి భాగ్యలక్ష్మి నూతనంగా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎంపికైన సందర్భంగా రమణయ్య సతీమణితో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డిని మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం రెడ్డి వారి గురువారెడ్డి నూతనంగా డైరెక్టర్‌గా ఎంపికైన భాగ్యలక్ష్మి రమణయ్య దంపతులను శాలువా కప్పి శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, పార్టీ నాయకులు ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.



## గంగ జాతరపై సమీక్ష సమావేశం



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర డిసెంబర్ 9న చాటింపు 16 17న గంగ జాతర సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో బంగారమ్మ ఆలయం వద్ద ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ డిసెంబర్ 9న మంగళవారం రాత్రి చాటింపు 16, 17న గంగ జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు అందరూ కలిసి వివిధ రకాల వేషాలతో పూర్వ వైభవం తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, సర్పంచ్ ధనంజయవర్మ, సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రాజశేఖర్ కృష్ణ స్వామి రాజు, హేమాద్రి, మధుసూదన్ గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## నాగేటి సాళ్ళల్లో తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే ఒక అద్భుతమైన కథ



**పలమనేరు మేజర్‌న్యూస్:** జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి ఒక విలక్షణ రచయిత ప్రముఖ కథా నవల రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి కథ నాగేటి సాళ్ళల్లో వస్తువు శైలి శిల్పం కథా కథనం అద్భుతం అని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్. మాధవ్ అన్నారు తెలుగు సాహిత్య చరిత్రలో చిరకాలం నిలిచిపోయే రచనలను జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, అందించారని ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ కవిత శ్రీ అన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వారి కళామందిరంలో జరిగిన వర్తమాన తెలుగు కథ చర్చా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్ మాధవ్ అధ్యక్షత వహించారు. ప్రముఖ సీనియర్ కథా రచయిత టి ఎస్ ఏ కృష్ణమూర్తి జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మిఠాయి యుగంధర్ బాబు, ఉపాధ్యాయ నాయకులు గంటా మోహన్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు తులసినాథం నాయుడు, పుష్ప ఈ చర్చా కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. రచయితలు దోర్నాదుల సిద్ధార్థ, బ్రహ్మంస, ఆనంద తీర్థ రావు, శ్రీపురం సీతారామయ్య, భగవద్గీత బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజలకు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలు మోసా లు నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడి యాతో మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా సామాన్య ఫోన్ మెసేజ్‌లు, వాట్సాప్ ద్వారా ట్రాఫిక్ చలానా, ఎస్బిఐ రివార్డ్స్ పాయింట్స్, లాటరీ, గిఫ్ట్ వౌచర్స్ పేర్లతో అనేక ఫేక్ లింకులు పంపుతున్నట్లు తెలిపారు. ఈ లింకులు ఓపెన్ చేసిన వెంటనే వ్యక్తుల బ్యాంక్ డేటా హ్యాక్ అవుతున్నదని, అకౌంట్‌లోని డబ్బులు దొంగతనం అవుతున్నాయని వివరించారు. ట్రాఫిక్ చలానా అని మెసేజ్ వస్తే ఎస్బిఐ రివర్స్ పాయింట్స్ అని వస్తే, లాటరీ గెలిచారని చెబితే వెంటనే నమ్మి అప్ లింక్ ఓపెన్ చేయకండి. ఆ లింక్‌ను ఓపెన్ చేసే క్షణం లోనే మీ వాట్సాప్, ఫోన్ డేటా, బ్యాంక్ వివరాలు మొత్తం హ్యాకర్ల చేతి లో పడిపోతాయి అని ఎమ్మెల్యే తెలిపారు. ఇలాంటి సైబర్ మోసాలపై ఇప్పటికే ఎస్పీకి సంబంధిత విభాగాలకు ఫిర్యాదులు పంపించామని, ప్రజలను రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం, ప్రజలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఇలాంటి ఫేక్ లింక్స్‌ను ఏ పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దు. మోసగాళ్లు పంపే యాప్ లింక్స్ ద్వారా డబ్బు కోల్పోవద్దు. ఇది మీ ముందస్తు జాగ్రత్త కోసం చేస్తున్న హెచ్చరిక" అని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. మీడియా ద్వారా ప్రజలకు జాగ్రత్తలు తెలియజేస్తూ, సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలని తెలిపారు.

## ఓబీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణకై ఈనెల 15న ఛలో ఢిల్లీ

**-ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు వరప్రసాద్ యాదవ్ పిలుపు**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** చట్ట సభలలో ఓబీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని,ఏపీ,తెలంగాణ,మహారాష్ట్ర రాష్ట్రాల లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పనకై పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15,16 వ తేదీ లలో ఓబీసీల ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.అదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు యు. నాగేశ్వరరావు, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి విజయ్ ఉత్తరాది, ఓబీసీ మహిళా సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమా బాయిలతో కలిసి మాట్లాడుతూ ఏపీలో టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో బీసీ లకు హామీ ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రస్తుత శీతాకాల సమావేశాలలో ప్రవేశ పెట్టి ఆమోదం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.టీడీపీ ప్రభుత్వం ఆనాదిగా బీసీలకు అండంగా ఉందని, గత ప్రభుత్వం హయాంలో బీసీ స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో ఎస్పిఎల్ ద్వారా న్యాయ పోరాటం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం లో కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ బీసీ రిజర్వేషన్ల రాజ్యాంగ సవరణకై ప్రధాని నరేంద్ర మోడీ వద్దకు కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు నాయకత్వంలో బీసీ మంత్రులు,బీసీ సంఘాల ప్రతినిధులతో పంపి చర్చలు జరిపి కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ లు అమలు చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేయాలని వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. పి.ఉమాబాయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళలకు,నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎన్.బీసిఎఫ్.డిసి రుణాలు,బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరుకు 972 కోట్లు విడుదల చేయాలని సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో వెంకట్ యాదవ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**



చిత్తూరు ఓబనపల్లి కాలనీలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం మొదటి వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ఆదివారం ఆలయా నికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే రైతులు నష్టపోయా రని తుఫాన్ ప్రభావం పుధిచ్చేరి దాటి చెన్నై మీదుగా తిరుపతి, చిత్తూరు మీద ఎక్కువ ప్రభావం ఉన్నం దున, రైతులు వ్యవసాయ పొలాల్లో మోటార్ల వద్దకు, ట్రాన్స్ఫార్మర్ల వద్దకు, చెట్ల కింద తలదాచుకోవద్దని ఎక్కువగా పది కిలోమీటర్లు వేగంతో ఈదురుగాలు లతో కూడిన వర్షం ఉందని వాతావరణ శాఖ తెలియజేయడంతో పిల్ల లను స్కూలుకు పంపకుండా, వర్షంలో తడవకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో తెలుగు గంగ కాల్వ ప్రవాహం ఉధృతంగా ఉన్నందున జాగ్రత్త వహించాలని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల పార్టీలకతీతంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి, గ్రామ నాయకులకు ముఖ్యంగా సచివాలయ సిబ్బందికి, మండల అభివృద్ధి అధికారికి, ఇరిగేషన్ అధికారులకు, మండల రెవెన్యూ అధికారులకు, అన్ని శాఖలు అధికారులకు, మండల నాయకులకు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు తెలియజేశారు.

## వాసుదేవ నాయుడు మృతి టిడిపికి తీరని లోటు

**: ఎమ్మెల్యే నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** టీడీపీ సీనియర్ నాయకులు వాసుదేవ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ నాగయ్య పల్లికి చెందిన వాసుదేవ నాయుడు అకాల మృతి చెందడంతో ఎమ్మెల్యే నాని ఆదివారం నాగయ్య గారి పల్లి గ్రామంలో ఆయిన మృతదేహానికి మండల పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళి అర్పించారు. వాసుదేవ నాయుడు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాసు అకాల మృతి చాలా బాధాకరమని చెప్పారు. కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరారు ఎల్లవేళలా వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నివాళి అర్పించే వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బాలక్రిష్టమ నాయుడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, మాజీ చైర్మన్ సురేష్ రెడ్డి ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ హెచ్చరికతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు పాటు తిరుపతి జిల్లా వ్యాప్తంగా బారీ వర్షాలు, ఈ దుర గాలులు వీచే అవకాశం ఉందని, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసి ల్దార్ పెల్లూరు గో ఫినాద్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ నాలుగు రోజులు పాటు ప్రజలు ఏదైన అత్యవసర పనులకు తప్పా బయటకు రావద్దని. అంతే కాకుండా కాలం చెల్లిన ఇళ్ళలో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు వెల్లాలని ఆయన కోరారు. అదేవిదంగా వాగులు, వంకలు, చెరువులు, వద్దకు మీ పిల్లలను పంపకుండ 'జాగ్రత్తలు తీసుక్టోవాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో కరెంట్‌తో అప్రత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 08623బి244122 ను సంప్రదించాలని కోరారు.

# దిత్వా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** దిత్వాతుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు ,అధికారులు ప్రజలకు సూచించారు. మండలప్రజలందరు అప్రమత్తంగా ఉండి ఇళ్ల నుండి బయటకు రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆదివారం ఓజిలి మండల కేంద్రంలో మండల శాఖధికారులతో సమీక్షాసమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతావరణ, విపత్తుల నిర్వహణ శాఖ సూచన మేరకు ప్రజలందరినీ అప్రమత్తం చేసినట్లు తెలిపారు. తుఫాన్‌ను ఎదుర్కొవడానికి, ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగం, సిబ్బంది చేసే సూచనలను ప్రజలందరూ పాటించాలన్నారు. ముఖ్యంగా రైతులు తమ పంటల ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు చెప్పే సూచనలు పాటించాలన్నారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తంతో ఉండి ప్రజలకు ప్రాణ, పంటనష్టాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. ఈ సమావేశానికి మండల శాఖధికారులు గైరాజరు కావడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోమని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీఓ నారాయణ రెడ్డి, ఓజిలి ఎస్ఐ. శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఏఇ అనిల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# పాతపేట శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:**

బైరెడ్డిపల్లి మండలం పాతపేట గ్రామంలోని శివుని ఆలయం ప్రాంగణంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం శెట్టి హాజరై కార్యక్రమాన్ని సందర్శించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతపేట పంచాయతీ పరిధిలోని ఈ శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం పూజాకార్యక్రమం భక్తి పూర్వకంగా సాగింది. గ్రామ అభివృద్ధి, దేవస్థాన అభివృద్ధికి అందరూ కలిసి పని చేయాలని బి.సుబ్రహ్మణ్యం శెట్టి గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు.



# చెరువులో బురదలో చిక్కుకున్న ఒంటరి ఏనుగు

### కుంకిఏనుగు సాయంతో ఒడ్డుకు లాగిన రెస్క్యూ టీం
### మెరుగైన వైద్య చికిత్స కోసం తిరుపతి జూకు

**యాదమరి, మేజర్‌న్యూస్:** డీకే చెరువు అటవీ సరిహద్దు రిజర్వ్ ఫారెస్ట్ నందు గత కొన్ని నెలలుగా ఒంటరి ఏనుగు తిరుగుతుంది. ఒంటరి ఏనుగు దాహం తీర్చుకునేందుకు అటవీ సరిహద్దు ప్రాంతమైన డీకే చెరువు సమీపంలోని గుడ్డోడి చెరువు వద్ద నీరు తాగేందుకు చెరువులోకి దిగి నీరు తాగి దాహం తీర్చుకుంది. చెరువు నుండి బయట వచ్చేందుకు ఏనుగు ప్రయత్నించడంతో చెరువులో బుదద అధికంగా ఉండడంతో చెరువు నుండి బయట రాలేక అక్కడే ఏనుగు ఇంకా శబ్దంతో ఆరుపులు శబ్దం రావడంతో సమీపంలోని గ్రామస్తులు, చెరువు వద్దకు వెళ్లి చూశారు. ఏనుగు బూడిదలో చిక్కుకోవడంతో గ్రామ ప్రజలు ఇటు ఫారెస్ట్ అధికారులకు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న యాదమరి పోలీసులు చిత్తూరు అటవీ శాఖ అధికారులు వెంటనే చెరువు వద్దకు చేరుకొని ఏనుగును చెరువులో నుంచి ఒడ్డుకు తీసేందుకు ప్రజలు జెసిబి యంత్రంతో సాయంతో ఎంత ప్రయత్నించిన ఏనుగును చెరువు నుండి ఒడ్డుకు తీసుకురాలేకపోయారు. దీంతో అటవీ శాఖ అధికారులు పలమనేరులో కుంకి ఏనుగులు యాదమరి సరిహద్దు అటువైపు ప్రాంతమైన డీకే చెరువుకి తెప్పించారు. రెండు కుంకీ ఏనుగుల సాయంతో బురదలో చిక్కుకున్న ఏనుగును మూడు గంటలపాటు, శ్రమించి అటవీశాఖ అధికారులు శ్రమించి అటవీశాఖ అధికారులు, పోలీసులు, రెస్క్యూటివ్ సిబ్బంది ఏనుగునకు ఒడ్డుకు చేర్చారు. ఏనుగు కాలుకు గాయం కావడంతో ఫారెస్ట్ అధికారులు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర జూ వైద్యాధికారులకు సమాచారం అందించడంతో వైద్యాధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏనుగు కాలికి గాయం అవడంతో మెరుగైన వైద్య చికిత్స లందించేందుకు ఒంటరి ఏనుగును తిరుపతి జూకు తరలించి మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.





# పలమనేరు ఏపీఎన్జీజీఓ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడుగా కె.ఆనందబాబు వరుసగా ఐదవసారి ఎన్నిక
### కార్యదర్శిగా జయమ్మ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు తాలూకా ఏపీఎన్జీజీఓస్ సంఘం ఎన్నికలు ఆదివారం పలమనేరు ఎన్జీఓ హోంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో కె. ఆనందబాబు, మండల ప్రజా పరిషత్ బైరెడిపల్లెలో పరిపాలనాధికారిగా పనిచేస్తూ, వరుసగా 5వసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యదర్శిగా పిహెచ్‌సి-పతికొండలో హెల్త్ సూపర్వైజర్ ఎం.జయమ్మ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా పంచాయతీ కార్యదర్శి బి.ఎస్. మోహనరాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్. సురేష్, సెరికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఎన్. ప్రభాకర్, సబ్ ట్రెజరీ జూనియర్ అకౌంటెంట్ ఆర్. రాజ శేఖర్ ఎన్నికయ్యారు. మహిళా ఉపాధ్యక్షురాలిగా పిహెచ్‌సి-కొలమాసనపల్లిలో ఏఎన్‌ఎం-ఎంపీహెచ్‌డబ్ల్యూఈ నాగేశ్వరమ్మ ఎన్నికయ్యారు. కోశాధికారి గా ఇరిగేషన్ సబ్‌డివిజన్ లో ఎటీవో పి. శ్రీనివాసులు ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్. హరి, వార్డ్ అడ్మిన్ సెక్రటరీ ఆర్. జలంధర్ నాయుడు, వి.కోట ఇంజినీరింగ్ అసిస్టెంట్ పి.జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు. మహిళా సంయుక్త కార్యదర్శిగా గంగవరం-2లో ఏఎన్‌ఎం ఎన్. ఎన్ వల్లెమ్మ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా వెల్ఫర్ సహాయకుకు పి. రమణ (కుర్మాయి-పలమనేరు), పీడీవో టి.సురేష్‌బాబ (తీర్థం-బైరెడిపల్లి), సీనియర్ అసిస్టెంట్ కె.వినయ్ కుమార్ (ఎంపిపి-వి.కొట),పీడీవో వర్ధని రాజు (గంగవరం),పంచాయతీ సెక్రటరీ ఈ. గణేశ్ (పెద్దచల్లారి గుంట పి.ఎస్-బైరెడిపల్లి),వెల్ఫర్ అసిస్టెంట్ ఎ.చిన్నప్పయ్య (కల్లుపల్లి-గంగవరం మండలం),, ఎంపిహెచెస్ జి.మధు (పిహెచ్‌సి-కొలమాసనపల్లి), టైపిస్ట్ పీ. పురుషోత్తం(పిఆర్ఐ-ఎస్‌డీ-పలమనేరు),విలేజ్ సర్వేయర్ పీ. వెంకట్రమణ (బోయచిన్నాగనపల్లి-వి.కోట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మహిళా ఉద్యోగుల సమస్యల కోసం ప్రత్యేక మహిళా మహిళా విభాగం ఏర్పాటు...** మహిళా విభాగం చైర్‌పర్సన్‌గా పిహెచ్‌సి-బైరెడిపల్లెలో ఎంపీహెచ్‌ఏగా పనిచేస్తున్న ఎన్.జయ ప్రభావతి ఎన్నికయ్యారు. కో-చైర్‌పర్సన్‌గా ఎంపిపి-పలమనేరులో టైపిస్ట్ ఏ.సి. ఉషారాణి, వైస్-చైర్‌పర్సన్‌గా పశు పత్తూరు -గంగవరం పరిధిలో ఏఎన్ఎం, ఏ.విజయలక్ష్మి, ఆర్ఎస్‌కే-కలగటూరులోని ఏహెచ్‌ఏ కె.దేవనాయకి, కన్వీనర్‌గా గంగవరం-3లో ఏఎన్ఎం, కె.సుజాత ఎన్నికయ్యారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా సైనిక సంక్షేమ అధికారి మరియు జిల్లా సంఘం అధ్యక్షులు కె.వి. రాఘవులు, జిల్లా కార్యదర్శి కె. రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్ స్వయంగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. పుంగనూరు ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీఖాన్ ఎన్నికల అధికారిగా, సహాయ ఎన్నికల అధికారి సురేష్ బాబు వ్యవహరించారు. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై సంఘానికి తమ మద్దతును ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల సాధనకే కొత్త కార్యవర్గం కట్టుబడి ఉందని అధ్యక్షుడు ఆనందబాబు తెలిపారు.





జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

# 12వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 హాకింగ్స్ విద్యార్థుల విజయకేతనం

**కుప్పం, మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం కోలార్ నందు "12వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ - 2025" నిర్వహించగా చాలా వరకు పాఠశాలలు పాల్గొన్నాయి. అందులో స్థానిక హాకింగ్స్ పాఠశాల నుండి కరాటే మాస్టర్ రాజు, సౌమ్య వారి ఆధ్వర్యంలోదాదాపు 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కరాటే లో విద్యార్థులు "అత్యుత్తమ ప్రతిభ"ను అసాధారణ పనితీరును, అసాధారణ ప్రతిభను కనబరిచినందుకుగాను 8మంది ప్రథమ స్థానం, 8 మంది ద్వితీయ స్థానం, 12 మంది తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా హాకింగ్స్ పాఠశాల కరెస్పాండెంట్, వ్యవస్థాపకులు హఫీజ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి కరాటే పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచినందుకుగాను విద్యార్థులను అభినందించారు. ఇదేవిధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఈ కరాటేలో విద్యార్థులు గెలుపొందినందుకు కరాటే మాస్టర్ రాజుని సౌమ్యని అభినందించారు.



# ప్రపంచంలో శక్తివంతమైన శ్వాస ప్రక్రియ సుదర్శన క్రియ : మాస్టర్ క్రాంతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ది హార్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ ప్రోగ్రాం గత మూడు రోజులుగా మీడియా మిత్రులు కోసం ప్రతేకంగా ఉచితంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్ క్రాంతి పర్యవేక్షణలో న్యాయవాది రాజేశ్వరరావు సహకారంతో శ్రీకాళహస్తి పట్టణం ఓరుగంటి చెంగయ్య శెట్టి సత్రంలొ జరిగింది ఈ కార్యక్రమంనకు మీడియా మిత్రులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతిరోజు నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి సమాచారాన్ని ఇచ్చే భాగంలో అధిక ఒత్తిడి లోన్ అవుతున్న మీడియా వారి కోసం ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించారు ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితంగా అందించారు. మాస్టర్ క్రాంతి మాట్లాడుతూ హ్యాపీనెస్ ప్రోగ్రాం చేయడం వలన ఉపయోగాలు ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి, కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది, యాంటీ ఆక్సిడెంట్ల పెరుగుదల, రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది, నిద్ర నాణ్యత పెరుగుతుంది, మెరుగైన గుండె ఆరోగ్యం, ఊపిరితిత్తులు సామర్థ్యం పెరుగుదల, మెరుగైన శ్వాసకోశ ఆరోగ్యం, మెదడు పనితీరు మెరుగుపడుతుంది. తద్వారా మెరుగైన జ్ఞాపకశక్తి, శ్రద్ధ, ఏకాగ్రత, అలాగే మానసిక, శారీరిక విశ్రాంతి లభిస్తుంది, భావోద్వేగ నియంత్రణ, వ్యక్తుల మధ్య మెరుగైన మానవ సంబంధాలు




ఏర్పడతాయి. ఆరోగ్యకరమైన ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి అన్ని విధాల తోడ్పడుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఇలాంటి కోర్సులు ద్వారా వారి జీవితం ఆనందంగానూ, సంతోషంగాను ఉంచుకోవాలని శివశంకర్ గురూజీ ప్రపంచవ్యాప్తంగా కోరారు.

# రక్షకుడైన యేసు శిలువలో పలికిన ఏడు మాటలు పుస్తకం ఆవిష్కరణ

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన పాస్టర్ రెవ్. డా. వి. సురేష్ కుమార్ తెలుగు,తమిళ భాషల్లో రచించిన రక్షకుడైన ఏసు శిలువలో పలికిన ఏడు మాటలు పుస్తకాన్ని కరీంనగర్ లో సీఎస్ ఐ ,మోడరేటర్ ది. మోస్ట్.రెవ్.డా.ప్రొ.కె. రూబెన్ మార్క్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బిషప్ కార్యాలయం వద్ద జరిగిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏసు ప్రభువు తెలిపిన ధర్మ మార్గాన్ని సత్య మార్గాన్ని అందరికీ అర్థమయ్యేవిధంగా చాలా సులభమైన భాషలో తెలుగు తమిళ భాషల్లో పాస్టర్ వి. సురేష్ కుమార్ రచన కొనసాగిందని, క్రీస్తు బోధనలు తెలియచేయటానికి, సత్యమార్గములో నడవటానికి అందరికీ ఈ పుస్తకం దారి చూపుతోందని ఈ పుస్తకాన్నీ రచించడం ద్వారా రచయిత పాస్టర్ వి. సురేష్ కుమార్ దైవ కృపకు పాత్రుడు అయ్యాడని, ఈ పుస్తకాన్ని చదవడం ద్వారా అందరికీ యేసు శిలువలో పలికిన మాటల పరమార్థం తెలిసి వస్తుందని అందుకొరకు ఈ పుస్తకం అందరికీ ఉపయోగపడుతుందని మోడరేటెర్ అన్నారు. డయాసిస్ వైస్ చైర్మన్ రెవ్.సుదర్శన్, డయోసీస్ ట్రెజరర్ రేవ్.రాములు



ఇమ్మాన్యుయేల్, పాస్టర్ రెవ్ బి. ప్రసాద్ పాస్టర్స్ తదితరులు పాల్గొని పుస్తక పూల బుకే అందించిరచయిత రెవ్. డా. వి. సురేష్ కుమార్ శాలువా కప్పి పూల బొకేఅందించి వారిని అభినందించారు.

# తెనాలి భారతమ్మ కర్మక్రియలలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త తెనాలి బాలు యాదవ్ సిమెంట్ తల్లి తెనాలి భారతమ్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. ఆదివారం భారతమ్మ కర్మక్రియలల్లో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ బాషా, ఉత్తరాజీ శరవణ కుమార్,కంట ఉదయ్ కుమార్, గోరా,పటాన్ ఫరీద్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, తీగల చిన్న,శ్రీవారి సురేష్, ముని కృష్ణారెడ్డి, అరవింద్ రెడ్డి, శంకర్, ముద్దుమూడి రవి,పెరుమాళ్ చౌదరి, జూమ్లేష, మహేష్,గాలి రవి నాయుడు,కామి వెంకటేశ్వర్లు,ఫజల్, గోపాల్ ,యశ్వంత్ రెడ్డి, నాగభూషణం యాదవ్, దినేష్, సుహేల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.





# డా. హరిప్రసాద్‌కు సన్మానం

**తిరుపతి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను సౌత్ ఇండియా మ్యారేజ్ మీడియేటర్స్ కాన్ఫరెన్స్ నిర్వాహకులు ఆదివారం శాలువ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాజీ పౌరసరఫరాల శాఖ మాజీ చైర్మన్ సైకం జయచంద్ర రెడ్డి, టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సిఆర్ రాజన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ సమస్త లక్ష్యాలు సభ్యుల సమస్యలు వారి ఆకాంక్షలను గౌరవించడం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన ప్రభుత్వ సహకారం అందినందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.

# దిత్వా తుఫాను పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్**

**ఓజిలి,మేజర్ న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఓజిలి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల కోసం అవసరమైన చర్యలు అధికారులు తీసుకుంటున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి అనవసరంగా బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలతో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. గ్రామాలలో ప్రజలు తమ పిల్లలను చెరువులు, నీటి కుంటలు ,కాలువలు, వాగుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిఅత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అత్యవసర పరిస్థితిలో తప్ప మిగతా సమయంలో ఇంటికే పరిమితం కావాలని ఓజిలి మండలం బిజెపి అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్ యాదవ్ మండల ప్రజలను కోరారు.





# కలంకారి కళాకారుడు విజయ్ కుమార్ మృతికి సంతాపం

**- కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కలంకారి అధ్యాపకుడు కళాకారుడు విజయ్ కుమార్ మృతి వార్త విన్న వెంటనే శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి స్వగృహం వద్దకు వెళ్లి వారి పార్థివ దేహంనకు పూలమాలలు సమర్పించారు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ విజయ్ కుమార్ కలంకారి కళలు పట్ల మక్కువతో వారు ఆ విద్యను అభ్యసించి, ఆ విద్యపై ఎంతోమంది విద్యార్థులకు గురువుగా ఆ కళను నేర్పి ఆకళ అభివృద్ధికి దోహదపడ్డారు అని, వారు సుమారుగా ఐదు దశాబ్దాలు పాటు కలంకారి కళ్ళకు సేవలందించారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ ఉపాధ్యాయులు మొదటి సమావేశం

**పలమనేరు మేజర్ న్యూస్ :** జిల్లా జేఏసీ ఉర్దూ (జేఏసీ ఉర్దూ) తొలి సమావేశం జడ్.పి.హెచ్.ఎస్, యు పలమనేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వారు.శైఖ్ సబ్జు సాహెబ్, హెడ్‌మాస్టర్ జడ్పీహెచ్ఎస్ యు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఏసీ ప్రెసిడెంట్: పి. మొహమ్మద్ అలీ,జేఏసీ చైర్మన్: ఆర్.ఎస్. రహమతుల్లా జేఏసీ కన్వీనర్: వి. రబ్బాని జేఏసీ ట్రెజరర్ ఎస్. అరీఫుల్లా ఆర్ యు టి ఏ,ఏ.పి మాజీ వైస్ ప్రెసిడెంట్: సి. కలందర్ బాషా, ఎస్ టి యు మాజీ నాయకులు: జనాబ్ యాసీన్ షరీఫ్, ఏపిపిటిఏ మాజీ జనరల్ సెక్రటరీ: ఎ. మునాఫ్, ఏఐఐటిఏ జనరల్ సెక్రటరీ: ఎస్. అబ్దుల్ అలీం,తిరుపతి జిల్లా ఆర్ యు టి ఏ ప్రెసిడెంట్: జనాబ్ అబ్దుల్ గఫూర్, ఇతర గురువులు:వి.షంషీర్, కె. ఎం.డి. హబీబుల్ రెహ్మాన్, ఎస్. సమీఉల్లా, నూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఆమోదించిన ప్రధాన తీర్మానాలు (ఉర్దూ ఉపాధ్యాయుల సమస్యలపై):ఉర్దూ అంగన్‌వాడి సెంటర్ల స్థాపన, ఉర్దూ పాఠశాలలలో అడ్మిషన్ల పెంపు కోసం ప్రత్యేక చర్యలు, ఉర్దూ ప్రత్యేక డి ఎస్ సి నిర్వహణ, ప్రత్యేక ఉర్దూ సి ర్ సి ఏర్పాటు ఉర్దూ పాఠశాలలకు ఎన్ టి పుస్తకాల సరఫరా, సెక్షన్ పాఠశాలల్లో ఫస్ట్ లాంగ్వేజ్ ఉర్దూ పోస్టుల మంజూరు,ఎస్ ఎస్ సి స్పాట్ సెంటర్ చిత్తూరు జిల్లాకు కేటాయింపు, ఈ కార్యక్రమం చాలా సానుకూల వాతావరణంలో ముగిసింది. ఉర్దూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యం పరిష్కార దిశగా ఈ సమావేశం కీలకమని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

